# ఎండే అండ

గ్రామాల్లో ఏకంగా పద్నాలుగు గంటల పాటు కోతలే. కరెంటు వస్తే ఎంతసేపు ఉంటుందో తెలియదు. పొలానికి ఇంటికీ తిరుగుతూ రైతులు సాగునీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారు. అయితే వీరికి తెల్సిన ప్రత్యామ్నాయం ఆయిల్ ఇంజన్ వినియోగించడమే. కాని సూర్యరశ్మితో పగటిపూట పనిచేసే నూతన ఆవిష్కరణ ఉంది. తెలుసుకోండి.

- కరెంటు కష్టాలకు సౌర విద్యుత్తు పరిష్కారం
- చాట్రాయిలో ప్రయోగాత్మక ఏర్పాటు



చాట్రాయిలో ఏర్పాటు చేసిన సోలార్ యూనిట్

న్యూస్‌టుడే, చాట్రాయి

ఖర్చుకు వెనుకాడకుండా ముందుకువస్తే పది గంటలు ఏకంగా సాగు నీరును పొందేందేందుకు పుష్కలమైన వనరు ఇది. కరెంటు వెతలకు శాశ్వతమైన పరిష్కారాన్ని చూపుతుంది. చాట్రాయిలో తొలిసారిగా సౌర విద్యుత్తుతో పనిచేసే సోలార్ మోటారును ఏర్పాటు చేశారు. సాంకేతికంగా రైతులు చైతన్యం పొందితే సోలార్ విద్యుత్తు వినియోగం వల్ల ప్రయోజనాలుంటాయి. కేంద్ర ప్రభుత్వం 30 శాతం రాయితీ ఇస్తుంది. పదిగంటలు పని చేయడం వల్ల సాగునీటి వెతలు తప్పుతాయి. రైతులు విజయవాడలో నెడ్‌కాప్ కార్యాలయంలో సంప్రదించాలి.

## పనితీరు ఇలా..

**సామర్థ్యం** : 5 నుంచి 25 హెచ్‌పీ వరకు

**వ్యయం** : ఐదు హెచ్‌పీకి రూ.5 లక్షలు

**రాయితీ** : 30 శాతం(7.5 హెచ్‌పీ మోటారు వరకు మాత్రమే)

**ఏ మేరకు పని చేస్తుంది:** 250 అడుగుల లోతులో భూగర్భ జలాలనుతోడుతూ 28 సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలో పని చేస్తుంది

**ఎంత సేపు** : పది గంటలు ఏకధాటిగా పనిచేస్తుంది



సోలార్ కరెంటుతో వస్తున్న భూగర్భ జలాలు

### సాంకేతిక చైతన్యం అవసరం :

**కె. శివాజీ, నెడ్‌కాప్, ఫీల్డ్ ఆఫీసర్**

సాంకేతికంగా రైతులు చైతన్యం పొందితే సోలార్ విద్యుత్తు వినియోగం వల్ల ప్రయోజనాలుంటాయి. కేంద్ర ప్రభుత్వం 30 శాతం రాయితీ ఇస్తుంది. పదిగంటలు పని చేయడం వల్ల సాగునీటి వెతలు తప్పుతాయి. రైతులు విజయవాడలో నెడ్ కాప్ కార్యాలయంలో సంప్రదించాలి.

### కరెంటు కష్టాలకు ఉపశమనం

**-కాపా శ్రీనివాసరావు, రైతు, నూజివీడు**



ప్రస్తుత కరెంటు సంక్షోభ సమయంలో సోలార్ విద్యుత్తు వినియోగం వల్ల రైతులకు ఉపశమనం లభిస్తుంది. బిందు, తుంపర సేద్యం తరహాలో రాయితీలను అందించాలి. పది గంటలు నీటి సరఫరా వలన మెట్ట ప్రాంతానికి అనువైన పథకంగా ఉంటుంది. పథకాన్ని పరిచయం చేయాలనే ఆసక్తితో ఏర్పాటు చేశా.